సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 28-2-2026 పేజీలు : 06




## ఎం ఈ ఓ డి. వెంకటేశం సేవలు చిరస్మరణీయం

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

మిగతా 5లో...



## బీవీఆర్ఐటీలో హోరెత్తిన బగ్గీలు

- రెండో రోజు డైనమిక్ పోటీలు
- సత్తా చాటిన 36 విద్యార్థి జట్లు

2 లో..

నర్సాపూర్(ప్రజాజ్యోతి):
నర్సాపూర్ బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా జరుగుతున్న 'మెకానికల్ బాజా సే ఇండియా-2026' పోటీలు రెండో రోజు ఉత్సాహంగా సాగాయి.



# నర్సాపూర్‌లో.. ఇసుక దందా

## రాత్రి వేళల్లో జోరుగా రవాణా

- అధికారుల కళ్లుగప్పి అక్రమార్కుల చేతివాటం
- రెడ్డిపల్లి గేటు వద్ద నిఘా పెట్టాలని స్థానికుల డిమాండ్

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :
నర్సాపూర్ మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అధికారుల నిఘా వైఫల్యాన్ని ఆసరాగా చేసుకుంటున్న 'ఇసుకాసురులు' యథేచ్ఛగా తమ దందాను కొనసాగిస్తూ జేబులు నింపుకుంటున్నారు. పగలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండే పరిస్థితి, రాత్రి కాగానే ఒక్కసారిగా మారిపోతోంది. చీకటి పడితే చాలు.. రీసౌండ్ఃప్రభుత్వ కార్యాలయాల పనివేళలు ముగియడమే ...

మిగతా 5లో...





## అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

- శిక్షణ పేరుతో నాటకం - వార్డ్ మెంబర్ల గైర్హాజరుకు అధికారులే కారణం

3 లో..

# తునికిలో రోడ్డు భద్రతపై అవగాహన

**- సీఐ జాన్ రెడ్డి**



**కౌడిపల్లి, ఫిబ్రవరి 27:**
తునికిలో ఎంజెపిటిబిసి డబ్ల్యూఆర్ స్కూల్ జూనియర్ కాలేజ్ లో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి నర్సాపూర్ సీఐ జాన్ రెడీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం తప్పనిసరి అని సూచించారు. అధిక వేగంతో వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదకరమని హెచ్చరించారు.పాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరిబాబు, ఏటీపీ జాన్ వెస్లీ, సిబ్బంది పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో హోరెత్తిన బగ్గీలు

**- రెండో రోజు డైనమిక్ పోటీలు- సత్తా చాటిన 36 విద్యార్థి జట్లు**



**నర్సాపూర్(ప్రజాజ్యోతి):**
నర్సాపూర్ బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా జరుగుతున్న 'మెకానికల్ బాజా సే ఇండియా-2026' పోటీలు రెండో రోజు ఉత్సాహంగా సాగాయి. దేశవ్యాప్తంగా వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులు తాము రూపొందించిన బగ్గీల శక్తిసామర్థ్యాలను ట్రాక్‌పై ప్రదర్శించారు. రెండో రోజు విద్యార్థి జట్లు అడ్డంకులను అధిగమిస్తూ బగ్గీలను నడిపారు. ప్రధానంగా యాక్సిలరేషన్, స్లెడ్ పుల్, సస్పెన్షన్, ట్రాక్షన్ వంటి డైనమిక్ అంశాల్లో బగ్గీల పనితీరును నిర్వాహకులు పరీక్షించారు. మొత్తం 36 జట్లు టెక్నికల్ ఇన్స్పెక్షన్ పూర్తి చేసుకోగా, 17 జట్లు కఠినమైన బ్రేక్ టెస్టులో నెగ్గి తదుపరి దశకు చేరుకున్నాయి.

**కొత్త ఇంజిన్‌తో జోరు:** ఈ ఏడాది పోటీల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా హోండా ఇంజిన్‌ను పరిచయం చేసినట్లు ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి జతిన్ గార్గ్ తెలిపారు. 425 సీసీ సామర్థ్యం కలిగిన ఈ ఇంజిన్ ఆఫ్-రోడ్ పరిస్థితుల్లో అద్భుతమైన పనితీరును కనబరుస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న సూత్రాలను వాస్తవ ఇంజనీరింగ్‌కు అన్వయించేలా ఈ పోటీలు దోహదపడతాయని బాజా ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ కె.సి.వోరా తదితరులు పాల్గొన్నారు.



# కౌడిపల్లి లో తెలంగాణ మోటార్ రీవైండింగ్ ఇంజనీరింగ్ యూనియన్ 5వ వార్షికోత్సవం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27:**
మండల కేంద్రంలో తెలంగాణ మోటార్ రీవైండింగ్ ఇంజనీరింగ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం, 5వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెకానిక్ యూనియన్ రాష్ట్ర కోఆర్డినేటర్, మండల అధ్యక్షుడు అల్మాయిపేట సుధాకర్ పటేల్ ఆధ్వర్యంలో సభ్యులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో సుధాకర్ పటేల్ మాట్లాడుతూ మెకానిక్‌లకు అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు.నిత్యం విద్యుత్‌తో పనిచేస్తున్నందున ప్రభుత్వం ఉచిత ప్రమాద బీమా కల్పించాలని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. అన్‌సీజన్‌లో పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మెకానిక్‌ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.50 సంవత్సరాలు పైబడిన ప్రతి మెకానిక్‌కు పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లు పరిష్కరించకపోతే వారం రోజులపాటు సెలవు ప్రకటిస్తామని హెచ్చరించారు. మెకానిక్ సోదరులు ఐక్యతతో ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు నందన్ రెడ్డి, లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి నవీన్, సభ్యులు మాణిక్యం, శ్రీనివాస్, సురేష్ పటేల్, నితిన్, కుమార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు సాఫీగా జరగాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 27:** ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.శుక్రవారం నర్సాపూర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జరుగున్న పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ..జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని,విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా,అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 27 :**



మెదక్ జిల్లా5 నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమ సింగ్ ని శుక్రవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

# 'నర్సాపూర్ ఆర్డీఓగా' రామకృష్ణ బాధ్యతల స్వీకరణ



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** నర్సాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా రామకృష్ణ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేసిన ఆర్డీఓ మహిపాల్ శేరిలింగంపల్లి అదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గతంలో సీసీఎల్ఏ కార్యాలయంలో పనిచేసిన రామకృష్ణ ఇక్కడికి బదిలీపై వచ్చారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

# నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు

**మెదక్ (ప్రజాజ్యోతి ):**
మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమాసింగ్ ను టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువా పూల మొక్కతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేసినప్పుడు సహకరించిన ఉద్యోగులు మునుముందు కూడా అదే విధంగా ప్రభుత్వ యంత్రాంగం ఉద్యోగులు సహకరించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు పజాలుద్దీన్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సతీష్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, చంద్రహాస్, సహ అధ్యక్షుడు శ్రీకాంత్, స్వాతి తదితర ఉద్యోగులు ఉన్నారు.



# ఆధ్యాత్మిక తరంగా బెల్లాపూర్

**- వైభవంగా ప్రారంభమైన పాదయాత్ర**

**- ఊరూరా స్వాగతం పలికిన మహిళా భక్తులు**

**- ఆకట్టుకున్న కోలాటాలు, భజన సంకీర్తనలు**





**జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ ):**లోక కళ్యాణం కోసం కారణజన్ములైన సత్పురుషులు, జగద్గురువులు, మహాయోగి, దత్తగిరి ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమర తిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్ర పల్లకి (రథయాత్ర) వైభవంగా ప్రారంభమైంది. వారి జన్మస్థలమైన బెల్లాపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గురువారం రాత్రి 9:45 గంటలకు గణపతి పూజ, దత్తాత్రేయ స్వామి వారి పాదపూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి మరియు భజన సంకీర్తన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఉదయం 6:23 గంటలకు బెల్లాపూర్ ఆశ్రమం నుండి రథ యాత్ర పల్లకి సేవ బయలుదేరి మనూర్, పిప్రి గ్రామాల మీదుగా నారాయణఖేడ్ పట్టణానికి చేరుకుంది. దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్ధి పురుషులు శ్రీశ్రీశ్రీ 1008 సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ వారి బృందానికి గ్రామాల్లో భక్తులు, మహిళలు, చిన్నారులు నిండు కలశాలతో ఘనంగా స్వాగతం పలికారు. బెల్లాపూర్ గ్రామంలో మహిళలు నిర్వహించిన సంగీత కోలాటాలు, భజన సంకీర్తనలు భక్తులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో పూజ్య శ్రీ నందినీ శ్రీగిరి మాత, దేవగిరి మహారాజ్, విశ్వానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగుతోంది. సంగారెడ్డి, పి. విఠల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, నాగిరెడ్డి, శామన్న, శివరాం తదితరులు భజన సంకీర్తనలు నిర్వహించారు.

# మద్యం సేవించి' వాహనం నడిపితే కఠిన చర్యలు' ఎస్. ఐ. రవి గౌడ్





**కల్హే ర్. 27.ఫిబ్రవరి ట(ప్రజా జ్యోతి:**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని అన్ని గ్రామాల ప్రజలకు వాహనదారులకు స్థానిక ఎస్సై ఏ. రవి గౌడ్ మాట్లాడుతూ. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తాగి వాహనాలు నడిపితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఏ.ఎస్.ఐ. మీర్జా నాసిర్ బేగ్, పోలీస్ సిబ్బంది. ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

**-శిక్షణ పేరుతో నాటకం -వార్డ్ మెంబర్ల గైర్హాజరుకు అధికారులే కారణం**





**ప్రజా జ్యోతి న్యూస్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్:**

మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల వార్డ్ మెంబర్షిప్ శిక్షణ కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యానికి, అవ్యవస్థకు అద్దం పడుతోంది. శిక్షణ పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పూర్తిగా దిక్కుతెలియని స్థితికి చేరింది. సరైన సమాచారం లేకపోవడం, ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం, సమయపాలన లోపించడం వంటి కారణాలతో వార్డ్ మెంబర్లు పెద్ద సంఖ్యలో గైర్హాజరయ్యారు. దీనికి పూర్తి బాధ్యత అధికారులదేనని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిక్షణ పేరుతో కేవలం బిల్లులు వేసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, మీటింగ్ ఉందని, ఫైల్ పని ఉందని, పై అధికారుల ఆదేశాలున్నాయని ఏదో ఒక సాకు చెప్పి బాధ్యతల నుంచి తప్పించుకోవడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సేవ కోసం పని చేయాల్సిన అధికారులు తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి కొనసాగితే ప్రజా ఆగ్రహం ఉప్పొంగక తప్పదని హెచ్చరించారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని గౌరవప్రదంగా, ప్రయోజనకరంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

# విద్య, సంక్షేమానికి ప్రభుత్వం వసతి గృహాల ద్వారా అభివృద్ధికి కృషి'



**కల్హే ర్. 27.ఫిబ్రవరి. ట(ప్రజా జ్యోతి:**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ విద్యాభ్యాసం చేసే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని వసితి గృహ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం కల్హేర్లోని సాంఘిక సంక్షేమ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహంలో పేరెంట్స్ తో మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు అనేక రకాలుగా తోడ్పాటు అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యక్తి అవకాశాలను బలహీన బడుగు పేద వర్గాలైన మన పిల్లల కొరకు మంచి ఔన్నత్యం ఉన్నత చదువులు అందించాలంటే కేవలం ప్రభుత్వ మన్నిస్తున్న సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగ చేసుకొని తమ పిల్ల భవిష్యత్తు నిర్మాణం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ పాఠశాల హెచ్ఎం లు కౌసల్య, రామచందర్, పీఈటి నాగార్జున రెడ్డి వసతి గృహానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు. సిబ్బంది..పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి(సియంఆర్ ఎఫ్

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి**



**జహీరాబాద్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో శుక్రవారం జహీరాబాద్ పట్టణం మాణిక్ ప్రభు వీధికి చెందిన భాను ప్రకాష్ కి యాభై వేలు(50,000 )రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్( సియంఆర్ ఎఫ్ )చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటు లోకి తీసుకు వచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కి,సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కీ,డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి కు చెక్కులు పొందిన లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, పట్లోళ్ళ.శ్రీకాంత్ రెడ్డి, దశరథ్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో మూడు భాగాలు: ఇమామ్ మహమ్మద్ అబ్దుల్లా లతీఫ్

**కల్హే ర్. 27.ఫిబ్రవరి. ట(ప్రజా జ్యోతి:**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలో కల్హే ర్. తడక్కాల్. బిబిపేట. కృష్ణాపూర్ తదిత గ్రామాలలో ముస్లిం బంధువులకు చెందినపవిత్ర రంజాన్ మాసం విశిష్టత మరియు అనుసరించాల్సిన నియమా నిబంధనలో . కరుణ దయ జాలి తోటి వారిపై క్షమాగుణం తోటి వారిపై సమానత్వం అందరిపై దయ కలిగి ఉండడం అలాగే రంజాన్ మాసంలో మూడు విశిష్ట భాగాల సమాహారమని వివరించారు. మొదటి 10 రోజులు అల్లాహ్ కరుణ (రెహమత్), రెండో 10 రోజులు క్షమాపణ(మగ్ఫిరత్), చివరి 10 రోజులు నరక విముక్తి(నజాత్) అని పేర్కొన్నారు. ఈ మాసంలో 'లైలాతుల్ ఖద్ర్' రాత్రి కోసం వెతకడం, ఇతికాఫ్ ప్రార్థనలు చేయడం ఎంతో పుణ్యమని తెలిపారు. అల్లాహ్ దయను పొందేందుకు దానధర్మాలు చేయడానికి ఇది అత్యంత ప్రత్యేకమైన సమయమని ఆయన సూచించారు. కావున ప్రతి. ఆ భగవంతుని యొక్క కృప



పొందాలంటే సహనం గొప్పదని. కావున ఓపిక క్షమాగుణం కలిగి ఉండాలని. ఒక్కరూ సహనం. కలిసిమెలిసి సద్భావంతో ప్రేమ కలిసి పండుగలు నిర్వహించుకోవాలని తెలపడం జరిగింది.

## ఆత్మకూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

### మండల విద్యాధికారి, ఎన్ శంకర్

**సదాశివపేట ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి:**
మండలములోని ఆత్మకూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్ర వారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్ గా డి.స్వాతి,డిఈవో గా స్పందన, ఎంఈవో గా హరిక, కాంప్లెక్స్ హెచ్ఎం గా ఆర్.రుషి, హెచ్.ఎం గా వై.వర్షిని. మిగతా కొందరు విద్యార్థులు టీచర్స్ గా వ్యవహరించారని తెలిపారు,అనంతరం ముగింపు కార్యక్రమం పాఠశాల హెచ్.ఎం.నాగరాణి అధ్యక్షతన జరిగిందని, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నిఖిత బింబాచారి హజరై, విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, బాగా చదివి, సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ,



టీచర్స్ ఉమాదేవి,రమేష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి కరామతుల్లా, టీచర్స్ యూనియన్ నాయకులు ప్రవీణ్,శ్రీనివాస్, సిఆర్పిలు మల్లేశం,రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## 125 రోజుల పని అంటూ గొప్పలు కాదు 3 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలి

**సదాశివపేట ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి:**
ఉపాధి హామీకి ఏమాత్రం సరిపోని 95 వేల కోట్లు బడ్జెట్ పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు కూలి 800 ఇవ్వాలి. కూలీల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం విడనాడాలి.వ్యవసాయ కార్మిక సంఘం సదాశివపేట మండల కమిటీ ఆధ్వర్యంలో వెల్టూర్ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా వ్యవహరిస్తుందని,125 రోజుల పనులు కల్పిస్తామని మూడు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాల్సింది పోయి 95 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని ఈ బడ్జెట్ తో ఉపాధి హామీ ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రెండు ఫోటోలు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎండలు ముదురుతున్నందున పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి కూలీల కంటే అంబానీ ఆదానిలే ముఖ్యమని కూలీల నోటికాడి ముద్దను లాగేసి కార్పొరేట్ల కొమ్ము



కాస్తున్నాడని అన్నారు. ఉపాధి హామీ నిర్వీర్యం చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 పని దినాలను కల్పించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఆనంద్, శివన్న, దుర్గయ్య, నరసింహులు, మల్లేశం, అనిల్, ప్రశాంత్, సావిత్రి, దేవరాజు, లక్ష్మయ్య, సరిత, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పరీక్షలో సత్తా చాటిన పీఎంశ్రీ కూచన్ పల్లి విద్యార్థిని కీర్తి ప్రియ

**హవేలీ ఘనపూర్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27:**
హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పిఎంశ్రీ కూచన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తి ప్రియ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ శుక్రవారం తెలిపారు. హైదరాబాదు లో జరిగిన రాష్ట్ర ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్షలో



రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు.50 మార్కులకు గాను 32 మార్కులు వచ్చినట్లు తెలిపారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ గాజర్ల రమేష్ గారు చేతుల మీదుగా విద్యార్థి నగదు 2000 రూపాయలు , సైన్స్ కిట్, ప్రశంసా పత్రాన్ని విద్యార్థినికి అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం కీర్తిప్రియ ను అభినందించారు.

## నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం

**-దుర్గాబాయి మహిళా**

**-శిశు వికాస్ కేంద్రంలో శిక్షణ పొందిన సర్పంచులు**





**జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సర్పంచులు పాలనపై పట్టు సాధించి గ్రామాల అభివృద్ధిలో సమర్థంగా పనిచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో సంగారెడ్డి లోని దుర్గాబాయి మహిళా శిశు వికాస్ కేంద్రంలో ఐదు రోజులపాటు శిక్షణ తరగతు లు కొనసాగుతున్నాయి. గ్రామీణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించే విధానంపై వారికి సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ముందుగా మాస్టర్ ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారి ద్వారా సర్పంచులకు బోధన నిర్వహిస్తున్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, నిధుల సమర్థ వినియోగం, గ్రామ సభల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, లెక్కల నిర్వహణలో పారదర్శకత వంటి అంశాలపై సవివరంగా శిక్షణ అందిస్తున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు కర్ణం సందీప్



**సదాశివపేట ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి:**
సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా సదశివపేట మండలం తంగేడుపల్లి గ్రామానికి చెందిన కరణం సందీప్ ను రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియమిస్తూ ఉత్తర్వులు చేయడం జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా కరణం సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో ఇట్టి పదవిని అప్పజెపిన ముందుగా రాష్ట్ర ప్రభుత్వానికి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టిజి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి ప్రజలకు సేవాలందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27:**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం రోజున స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు స్వయంపాలన దినోత్సవం లో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు డిటిడిఓ గా కిరణ్ హెచ్ డబ్ల్యు ఓ గా సుమన్ ఉపాధ్యాయులుగా హర్షవర్ధన్ లక్ష్మణ్ కార్తీక్ అరవింద్ సిద్ధార్థ్ వంశీ మాయ శరత్ పవన్ రాహుల్ ఈశ్వర్ శ్రీకాంత్ రామ్ చరణ్ తరుణ్ నర్సింగ్ కుమార్ ఏఎన్ఎం గా ప్రదీప్ పీఈటీగా జగదీష్ విధులు నిర్వహించారు బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి హెచ్ డబ్ల్యు ఒ జయరాజ్ ఉపాధ్యాయుల బృందం బహుమతులను అందజేశారు. బదిలీపై వెళ్లిన సిఆర్టి ఉపాధ్యాయుడు దుర్గయ్యకు సన్మానం గత రెండు సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలలో సిఆర్టి ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించి శంకరంపేట్ బదిలీపై వెళ్లడంతో ఉపాధ్యాయులు దుర్గయ్య ను ఉపాధ్యాయుల బృందం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ జయరాజు ఉపాధ్యాయుల బృందం తదితరులున్నారు.

## నవ్వుల్లో కన్నీళ్లు - ఘనంగా ఫేర్వెల్ వేడుకలు

### గురువుల ప్రేమ, స్నేహితుల జ్ఞాపకాల మధ్య భావోద్వేగ వీడ్కోలు








**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 27:**వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భావోద్వేగాల మధ్య, ఆశయాల వెలుగులో సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త దిశను చూపింది. మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ మీరు పొందిన విద్య, అలవర్చుకున్న విలువలు మీ జీవితాన్ని తీర్చిదిద్దే బలమైన పునాది అని, మీ కలలను నిజం చేసుకునే శక్తి మీలో ఉందని, విజయం మీ వెంట నడవాలి అంటే క్రమశిక్షణ, పట్టుదల మీ ఆయుధాలు కావాలని, మీ పాఠశాల ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని ప్రేరణనిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ మీరు సాధించిన విజయాలు, చూపిన క్రమశిక్షణ మా పాఠశాలకు గర్వకారణం. మీరు తెచ్చిన ప్రతిష్ట, సాధించిన ఫలితాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. మీరు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గంగాల రమేష్, గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రవణ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మాధురి, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఓ డి. వెంకటేశం సేవలు చిరస్మరణీయం

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
మండల విద్యాభివృద్ధికి మూడు దశాబ్దాలకుపైగా కృషి చేసిన మండల విద్యాధికారి డి. వెంకటేశం సేవలు చిరస్మరణీయమని భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని బాయ్‌కాడికి పద్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 38 సంవత్సరాల పాటు విద్యారంగంలో నిబద్ధతతో సేవలందించిన వెంకటేశంను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరితో సౌమ్యంగా మెలిగి అందరినీ కలుపుకొని వెళ్లే వ్యక్తిగా ఆయన నిలిచారని భూపాల్ రెడ్డి ప్రశంసించారు. అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రభుత్వ--ప్రైవేటు పాఠశాలల సిబ్బంది కార్యక్రమానికి హాజరై వెంకటేశంను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## నర్సాపూర్‌లో 'ఇసుక' దందా.. రాత్రి వేళల్లో జోరుగా రవాణా

### - అధికారుల కళ్లుగప్పి అక్రమార్కుల చేతివాటం- రెడ్డిపల్లి గేటు వద్ద నిఘా పెట్టాలని స్థానికుల డిమాండ్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :**
నర్సాపూర్ మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అధికారుల నిఘా వైఫల్యాన్ని ఆసరాగా చేసుకుంటున్న 'ఇసుకాసురులు' యథేచ్ఛగా తమ దందాను కొనసాగిస్తూ జేబులు నింపుకుంటున్నారు. పగలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండే పరిస్థితి, రాత్రి కాగానే ఒక్కసారిగా మారిపోతోంది. **చీకటి పడితే చాలు.. రీసౌండ్:**ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు ముగియడమే ఆలస్యం, అక్రమార్కులకు సమయం ఆసన్నమవుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో నర్సాపూర్ జాతీయ రహదారి గుండా ఇసుక రవాణా నిరాటంకంగా సాగుతోంది. శుక్రవారం రాత్రి కూడా భారీగా ఇసుకను తరలించినట్లు సమాచారం. నర్సాపూర్ మండలం నుండి పొరుగున ఉన్న కౌడిపల్లి మండలంలోని తునికి ప్రాంతానికి నిత్యం 3 నుండి 4 ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. **నిఘా కరువు.. ఆందోళనలో స్థానికులు:**అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రాత్రి సమయాల్లో రహదారులపై వాహనాల రద్దీ తక్కువగా ఉండటం వీరికి వరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రెడ్డిపల్లి గేట్ వద్ద నిఘా ఏర్పాటు చేయాలని, ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపి ప్రభుత్వ సంపదను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఆచార్య పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

### - సీనియర్ సివిల్ జడ్జి జి.కవిత దేవి

**జహీరాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి న్యూస్ ):**
ఆచార్య పాఠశాల జహీరాబాద్ వారి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురైతే వాటిని అధిగ మించడానికి చట్టాలు తొడ్పాడుతాయని సూచించారు. తోటి బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. నేటి సమాజం లో విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్, మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. మీ చుట్టు బాల్య వివాహా బాధితులు, బాల



కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే పాఠశాల ప్రిన్సిపాల్ కు నేరుగా గాని, 1098 కి ఫోన్ ద్వారా గాని తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారివివరాలు గోప్యంగా ఉంచబడతా యని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేవారిపై అవమానకర వ్యాఖ్యలు ఆపాలి

## "ఎక్కువ జీతాలు" వ్యాఖ్యపై ఉపాధ్యాయుల ఆగ్రహం

### ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం

**తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 27:** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుంది. ఉపాధ్యాయుల జీతం ఖర్చు కాదు, అది భవిష్యత్తుపై పెట్టుబడి. ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల పెరుగుదల నేపథ్యంలో వేతన సవరణలు సహజమే.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రతి తరగతికి ఒక గది, ఐదుగురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు



మరియు సహ పాఠ్యాంశ నిపుణులు ఉండాలి. ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్య అందించాలి.పదోన్నతులు సీనియారిటీ మరియు ప్రస్తుత సర్వీస్ రూల్స్ ప్రకారమే కొనసాగాలి.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకే ప్రధానోపాధ్యాయ పదవులు ఇవ్వాలి. ఉపాధ్యాయుల అర్హతల నిర్ణయాధికారం ఎన్ సి టి ఈ కి ఉంది. ఇప్పటికే ఉన్న అర్హతల ప్రకారమే నియామకాలు జరగాలి.

# ఉపాధ్యాయుల జీతాలు "అత్యధికం"మని పేర్కొనడం సముచితం కాదు

### -డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్

**నెల్లికుదురు ఫిబ్రవరి 27:(ప్రజా జ్యోతి):** విద్య కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ లో ఉపా ధ్యాయులకు జీతాలు ఎక్కువ (అత్యధికం )అనే వాఖ్యం సముచితం కాదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశా రు.ఇటీవల విద్యక మిషన్ ఇచ్చిన రిపోర్ట్ లో ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువ అనే వాఖ్యన్నికి స్పందిస్తూ, శుక్రవారం "ప్రజా జ్యోతి ప్రతినిధి"తో చరవాణిలో మాట్లా డుతూ,ఆయన ఉపాధ్యా యులకు ఇచ్చే వేతనం దేశ భవిష్యత్తు కు పెట్టుబ డిగా భావించలే తప్ప అనుచ్చి తమైనా వాఖ్యలు చేయ దం ఎంతవరకు సమంజసమన్నారు.విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం కు అందించిన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ, 2026 సుదీర్ఘ రిపోర్టుల్లో ఉపాధ్యాయులకు వేతనా లు మార్కెట్ ప్రమాణాలతో పోలిస్తే ఎక్కువగా ఉన్నా యని అనే వ్యాఖ్యానం పూర్తిగా అనుచితమైనది గా భావించాలన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే వ్యక్తులు. భవిష్య త్ తరాలను తీర్చిదిద్దే బాధ్యత వారి భుజాలపై ఉందని. అలాంటి మహత్త ర సేవ చేస్తున్న ఉపాధ్యా యుల జీతాలను "ఎక్కువ"గా పేర్కొనడం వారి కృషిని తక్కువ చేసి చూపించే ప్రయత్నంలోని భాగమే అవుతుందన్నారు. జీతాలు అనేవి సాధార ణంగా ధరల పెరుగుదల (ద్రవ్యోల్బణం)కు అనుగు ణంగా సవరించ బడతా యని నిత్యావసర వస్తు వుల ధరలు, ఇంధన వ్యయం, గృహ వసతి ఖర్చులు వంటి అంశాలు పెరుగుతున్నప్పుడు ఉద్యో గుల జీవన వ్యయం కూడా పెరుగుతుందని,అందువల్ల జీతాల్లో సవరణలు చేయ దం సహజమైన పరిపాల నా ప్రక్రియగా భావించా లన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యా యుల జీతాలను "అత్యధికం"గా పేర్కొంటూ రిపోర్ట్ లో పెట్టడం సముచితం కాదని,ఇది వారి వాస్తవ పరిస్థితులను, బాధ్య తలను, అర్హతలను పరిగణనలోకి తీసుకోని వ్యాఖ్యగా భావించవచ్చు.. వారు మార్కెట్ ప్రమాణా లను అని భావించిన పాఠశాలలు చెల్లించాల్సిన భత్యాలు తక్కువ చెల్లిస్తూ చేస్తున్న అన్యాయం గురించి మాట్లాడితే బాగుండేదన్నారు.ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారే కాదు భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను గుర్తేగు రాలన్నారు.నాణ్యమైన విద్య ఇవ్వాలంటే ముందుగా ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా మార్చాలని సరైన వేతనం ఇవ్వడం అనేది ఖర్చు కాదు అది దేశ



భవిష్యత్తులో పెట్టుబ డని,సరైన గౌరవప్రదమైన జీతభత్యాలు ఉన్నప్పుడే నిష్ణాతులు, ప్రతిభా వంతులు, తెలివైన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వృత్తి స్థిరత్వం, ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం ఈ మూడు అంశాలు కలిసే ఒక మంచి ఉపాధ్యాయ వ్యవస్థ ఏర్పడుతుం దన్నా రు.తక్కువ వేతనం,అధిక బాధ్యతలు ఉన్న వృత్తిని ప్రతిభావంతులు ఎంచు కోవడానికి ఆసక్తి చూపరని ఫలితంగా విద్యా రంగంలో నాణ్యత తగ్గే ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యా యులకు పదోన్నతులు సీనియారిటీ ద్వారా కాకుండా పారామీటర్ల ద్వారా అనడం "అర్థరహి తం..అవగాహన రాహిత్యం" సర్వీస్ రూల్స్ కు పూర్తి గా వ్యతిరేక మన్నారు.దాదాపు నియామకం అయిన కేడర్ లోనో లేక దాదాపు రెండు దశాబ్దాలు (సుమారు 20 సం రాలకు కూడా రాని పదోన్నతి )సర్వీస్ చేస్తే కానీ పదోన్నతి రాని ఉపా ధ్యాయులకు పదోన్నతి సీనియారిటీ కాకుండా పారామీటర్ ల ఆధారంగా పదోన్నతి అనేదానిని డీటీఫ్ సంఘం వ్యతిరే కిస్తుందన్నారు.హెచ్ ఎం పోస్టులకు 50% నియామకం ద్వార నియమించడాన్నికూడావ్యతిరేకిస్తున్నామన్నారు.అనుభవజ్ఞులైనఉ పాధ్యాయులకు ఒక పాఠశాలను సమర్ధవంతంగా నడప గలరు అందుకే ప్రస్తుతం ఉన్న సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రధానోపా ధ్యాయు ల పోస్టులనుకేవలం పదో న్నతి ద్వారా మాత్రమే భర్తీ చేస్తున్నారని, అలాగే కొనసాగించడం సమం జసం.. అలాగే కొనసా గించాలన్నారు. ఎమ్మార్వో, ప్రిన్సిపాల్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, తదితర పోస్టులు కు అనుభవం వలన ఇచ్చే పదోన్న తులు ..ఈ మార్పును డీటీఫ్ సంఘం వ్యతిరేకి స్తుందన్నారు.ఉపాధ్యాయుల అర్హతల నిర్ణయ అధికారం ఎన్సీటీఇ కి ఉందని దానిని నేడు ఎలా మార్పు చేస్తారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయుల అర్హతలకు సంబంధించి ఎన్సీటీఇ (నేషనల్ కౌన్సిల్ ఫార్ టీచర్ ఎడ్యుకేషన్ ) అనేది భారత ప్రభుత్వం స్థాపించి న జాతీయ స్థాయి విద్యా శిక్షణ సంస్థ సూచించిన విధంగా ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులు కలిగి ఉన్నారన్నారు.తదుపరి నియామకం కూడా వాటి ఆధారంగానే జరగాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ఆత్మ కమిటీ రైతాంగానికి ఆధునిక యంత్ర పరికరాలపై అవగాహన కల్పించాలి

**మరిపెడ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** రైతాంగానికి ఆధునిక సాంకేతిక యంత్రాలు,పరికరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను ఆత్మ కమిటీ తప్పనిసరిగా చేపట్టాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశించారు.

హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లోప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ నుఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కలిసి డోర్నకల్ నియోజకవర్గంలోని రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను అందుబాటులోకి తీసుకురావాలని,రైతుబడి సంస్థతో సంయుక్తంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ..రైతాంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలి. ఆత్మ కమిటీ ద్వారా రైతులకు శిక్షణ, ప్రదర్శనలు,ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు. మన ప్రాంత రైతుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాలు చాలా ముఖ్యం అని తెలిపారు.

# చెట్టుకు ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య

**కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 27:** చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కొడిపల్లి లో శుక్రవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై అమరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొడిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి శేఖర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురయ్యాడు అదేవిధంగా మెడికల్ ఖర్చుల నిమిత్తం మరియు పొలంలో బోర్లు వేయడానికి దాదాపు 5 లక్షల రూపాయల అప్పు చేశాడు అదే క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురై శుక్రవారం రోజున ఉదయం ఏడు గంటలకు బహిర్ భూమికని ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు కుటుంబ సభ్యులు వెతుకుతున్న తరుణంలో కొడిపల్లి చెరువు కట్ట పైన గల పొరక చెట్టుకు నైలాన్ త్రాడుతో ఉరివేసుకొని మృతి చెందినాడు మృతుని కుమారుడు రెడ్డి శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై అమరేందర్ రెడ్డి తెలిపారు.



# డిమాండ్ ఫుల్.. సాగు డల్

### - జొన్నలు బంగారమయ్యాయ్

**మరిపెడ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** ఒకప్పుడు పేదల కడుపు నింపే సాధారణ ఆహారంగా ఉన్న జొన్నలు ఇప్పుడు మార్కెట్లో బంగారం లాగా మెరిసిపోతున్నాయి. వినియోగం భారీగా పెరగడం,సాగు




గణనీయంగా తగ్గిపోవడంతో జొన్నల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సన్నబియ్యం ధర కంటే రెట్టింపుపెరిగినఈ పరిస్థితిరైతులు,వినియోగదారులలో చర్చనీయాంశమైంది. **పూర్వం పేదల ఆహారం... ఇప్పుడు సంపన్నుల ఎంపిక:**పూర్వకాలంలో సన్నబియ్యం కొనలేని పేదలు జొన్నలతో కడుపు నింపుకునేవారు.కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది.ఆరోగ్యపరమైన కారణాలతో సంపన్న వర్గాలవారు కూడా జొన్న అన్నం,రొట్టెలు,గటకలు వంటి ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారు.ఆధునిక జీవనశైలిలో ఒత్తిళ్లు,డయాబెటిస్,బీపీ వంటి వ్యాధులు పెరగడంతో వైద్యుల సలహాల మేరకు జొన్నలను ఎక్కువగా తీసుకుంటున్నారు.వ్యాధిలేనివారు కూడా ముందుజాగ్రత్తగా ఈ చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకుంటున్నారు.దీంతో మార్కెట్లో జొన్నలకు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది.**వాణిజ్య పంటలకు మొగ్గు..**రైతులు పూర్వం తమ భూమిలో కనీసం పావువంతు చిరుధాన్యాలు సాగు చేసేవారు.నీరు,పెట్టుబడి తక్కువ అవసరం కావడంతో ఆసక్తి చూపేవారు. కానీ ధరలు తక్కువ ఉండటంతో ఆదాయం పెద్దగా రాలేదు.తర్వాత నీటి సౌకర్యాలు మెరుగుపడిన తర్వాత రైతులు వరి,సజ్జ,రాగి,తైదలు,కొర్రలు వంటి ఆరుతడి పంటల స్థానంలో వాణిజ్య పంటల వైపు మళ్లారు. ముఖ్యంగా వరి పంటకు డిమాండ్ పెరగడంతో జొన్న సాగు దాదాపుగా కనుమరుగైంది.మహబూబాబాద్ జిల్లాలో గిరిజనులు అధికంగా నివసించే మహబూబాబాద్,మరిపెడ, కేసముద్రం,నర్సంపేట,కురవి, పెద్దగూడూరు మండలాల్లో పూర్వం వందల ఎకరాల్లో జొన్న సాగు జరిగేది.గిరిజన తండాల ప్రజలు ఉదయం-సాయంత్రం రెండు పూటలా జొన్న రొట్టెలు తినేవారు.కానీ ఇప్పుడు సాగు ఘననీయంగా తగ్గిపోయింది. కొన్ని మండలాల్లో మచ్చుకైనా కనిపించడం లేదు. **ధరలు ఆకాశానికి...**ప్రస్తుతం మార్కెట్లో జొన్నల ధర కిలోకు రూ.65 నుంచి రూ.70 వరకు పలుకుతోంది. సన్నబియ్యం ధర రూ.35 నుంచి రూ.45 మాత్రమే.పూర్వం క్వింటాల జొన్నలు అమ్మాలంటే నెలల తరబడి సమయం పట్టేదని, ఇప్పుడు రెండు-మూడు రోజుల్లోనే అమ్ముడుపోతున్నాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు.డిమాండ్ పెరగడంతో రైతులు మళ్లీ జొన్న సాగు వైపు మొగ్గ చూపుతారని ఆశాభావం వ్యక్తమవుతోంది.చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యపరమైన ప్రయోజనాలతో పాటుఆర్థికలాభాలుకూడాపెరిగేఅవకాశంఉందనినిపుణులుఅభిప్రాయప డుతున్నారు.